## 42. (112)

"మనలను ప్రేమించుచు తన రక్తము వలన మనలను విడిపించిన
వానికి మహిమయు ప్రభావమును యుగయుగములకు
కలుగును గాక ఆమెన్" ప్రకటన 1:6

పల్లవి: ఓ ప్రేమగల యేసు – ప్రేమించినావు మమ్ము
స్మరించుచు స్తుతింతున్ – రక్షణ నిచ్చినావు

1. అద్భుతయాగమందు – అందరికై బలియై
అందరి పాపములకు – ప్రాయశ్చిత్తమైతివి ॥ఓ ప్రేమ॥

2. దాసులమై మేముండ – మోషేను పంపితివి
చేసితివి స్వతంత్రులుగా – నీ బాహు బలముతోడ ॥ఓ ప్రేమ॥

3. క్షమాపణానందముతో – సాగింప చేసి మమ్ము
యాత్రలో మాకు తోడై – విజయము నిచ్చితివి ॥ఓ ప్రేమ॥

4. ఎడారి అడవిలోన ఊటల నదులు నడిపి
ఎండన నేలనంత – పచ్చిక బయలు చేసెన్ ॥ఓ ప్రేమ॥

5. బాబెలు నుండి మమ్ము – విడిపించితివి నీవు
బంధకముల తెంచి – తప్పు బోధ బాపినావు ॥ఓ ప్రేమ॥

6. సహవాస మిచ్చి సంఘ – అంగముల జేసినావు
సాక్షులను చేసి మమ్ము – శత్రువుల సిగ్గు పరచె ॥ఓ ప్రేమ॥

7. మహా ప్రేమగల యేసు – మాకై చేసితివన్ని
ఘనపరతు హల్లెలూయ – ఈ గొప్ప రక్షణ కొరకు ॥ఓ ప్రేమ॥